ది.21.10.2024

పోలీస్ కమిషనర్ కార్యాలయం  ఖమ్మం ...

శాంతి సమాజ స్థాపన కోసం అమరులైన పోలీసుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రగతికి బాటలు వేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కారించుకొని ముఖ్యతిధిగా హజరైన జిల్లా కలెక్టర్ గారు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారితో కలసి విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ అమర వీరుల సంస్మ రణ దినోత్సవం సందర్భంగా సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరు వీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత, అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..భవిష్యత్తు నవ సమాజం నిర్మాణం కోసం పోలీసులు అహర్నిశలు తమ ప్రాణాలు లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.

పి ఆర్ వో